నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
WANAPARTHY
పేజీలు PAGES : 12




వనపర్తి జిల్లా కేంద్రంలోని రామకృష్ణ ఆలయంలో హోమం చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దంపతులు

ఇంటింటా దీపాలు.. లోగిళ్లలో ప్రమిదల వెలుగులు.. వీధుల్లో పటాకుల మోతలు.. ఇదే కదా దీపావళి.. ఇలా చిన్న, పెద్ద, పేద, ధనిక తేడా లేకుండా జరుపుకొనే వెలుగు జిలుగుల వేడుక. హిందువుల పవిత్ర పండుగల్లో ఒకటైన ఈ పర్వదినాన్ని ఆదివారం ప్రజలు సంబురంగా నిర్వహించుకోనున్నారు. ప్రతి ఏడాది అశ్వయుజ అమావాస్య రోజున నరక చతుర్ధశిని నిర్వహిస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహించే పండుగ కోసం ఉమ్మడి జిల్లా సిద్ధమైంది. ధన త్రయోదశి, లక్ష్మీపూజకు ఎంతో ప్రత్యేకం. బహురూపాల్లో దీపాంతలు లభ్యమవుతున్నాయి. క్రాకర్స్ విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో సందడిగా మారాయి. అయితే పటాకులు కాల్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.

- నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/
వనపర్తి టౌన్, నవంబర్ 11

వివరాలు 6లో..

## దివ్వెల దీపావళి

- నేడు ఇంటింటా వెలుగుల పండుగ
- చెడుపై మంచి విజయానికి సంకేతం
- పటాకుల మోతతో మోగనున్న వీధులు
- ధనత్రయోదశి, లక్ష్మీపూజకు ప్రత్యేకం
- కొనుగోళ్లతో మార్కెట్లలో సందడి
- బహురూపాల్లో ప్రమిదల లభ్యం
- జోరుగా పటాకుల విక్రయాలు
- ఉమ్మడి జిల్లాలో పెరిగిన ధరలు

6 & 7



కొత్తకోటలో పటాకులు కొనుగోలు చేస్తున్న యువకులు

# ఔర్ ఏక్ ధక్కా.. హ్యాట్రిక్ పక్కా

## ఉమ్మడి జిల్లాలో కారు టాప్‌గేరు

- హ్యాట్రిక్ కోసం హ్యాపీగా బీఆర్ఎస్ అభ్యర్థులు
- పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు, పేట, మక్తల్, అచ్చంపేటలో గెలుపు దిశగా..
- 2014, 2018 ఎన్నికల్లోనూ విజయఢంకా
- ఈసారి విజయం కోసం వ్యూహరచన
- విపక్షాలకు పరీక్షగా మారిన ఏడు సెగ్మెంట్లు
- కారు స్పీడుకు చేతులెత్తేసిన కాంగ్రెస్, కమలం





కారు టాప్‌గేర్‌లో దూసుకెళ్తున్నది. స్పీడును అందుకోలేక ప్రతిపక్షాలు డీలా పడ్డాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ దూకుడు కొనసాగుతున్నది. మరోసారి అన్ని స్థానాల్లో గెలిచి క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. ఏడు సెగ్మెంట్లలోని అభ్యర్థులు ముచ్చటగా మూడోసారి విజయం దిశగా దూసుకెళ్తున్నారు. 2014, 2018లో వరుసగా విజయం సాధించిన పాలమూరు, దేవరకద్ర, జడ్చర్ల, కందనూలు,నారాయణపేట, మక్తల్, అచ్చంపేటలో ఈసారి గెలుపు నల్లేరుమీద నడకే అన్న సమీకరణలు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నది. అయితే ఇక్కడి రేస్‌గుర్రాల హ్యాట్రిక్‌ను ఎలాగైనా ఆపాలని ప్రతిపక్షాలు ఎత్తులు వేస్తున్నా.. గులాబీ పార్టీ వ్యూహరచనతో ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నది. దీంతో కాంగ్రెస్, బీజేపీకి పరీక్షగా మారాయి. ఇప్పటికే కాంగ్రెస్ బరిలో ఉన్న ఈ స్థానాల్లో అసమ్మతి భగ్గుమంటున్నది. టికెట్లు రాకపోవడంతో తీవ్ర అసహనంతో పలువురు బీఆర్ఎస్ గూటికి చేరారు. ప్రచారంలో కారు దూసుకెళ్తుండడంతో వార్‌వన్‌సైడే అన్నట్లు సమీకరణలు మారాయి.

- మహబూబ్‌నగర్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## రాబంధులకు ఓటేస్తే రాష్ట్రాన్ని దోచేస్తారు

- కాంగ్రెస్‌ను నమ్మితే చీకటి రాజ్యం
- మంచి చేస్తున్న వారిని మరోసారి ఆదరించాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

12



దంతనూర్‌లో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

పెబ్బేరులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి



## పథకాలను గుర్తుచేసి ఓట్లడగాలి

- ఓర్పు, సహనంతో ప్రచారం నిర్వహించాలి
- పుకార్లు నమ్మొద్దు.. బీఆర్ఎస్ గెలుపు తథ్యం
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి
- పెబ్బేరు కార్యకర్తల సమావేశంలో మాజీ ఎంపీ రావుల సూచన

12లో..


